# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

January - March 2019 | *For private circulation only* | Volume - 1 | Issue - 4




దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో-2019 సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ పాత్రికేయులు సతీష్ చందర్. వేదికపై జెల్ది విల్సన్, డా॥ చుక్కా నాగభూషణం, మేళం భాగ్యారావు, అల్లడి దేవకుమార్ తదితరులు

## రాజకీయ పార్టీలకు రాజ్యాంగ లక్ష్యాలను గుర్తుచేసేందుకే
# దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో

**- సతీష్ చందర్**

**రాజకీయ పార్టీలకు రాజ్యాంగ లక్ష్యాన్ని గుర్తు చేసేందుకు దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో తోడ్పడాలని ప్రముఖ పాత్రికేయులు ఎమ్. సతీష్‌చందర్ పిలుపునిచ్చారు. ఆదివారము విజయవాడ హోటల్ మనోరమలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో "దళిత ఆదివాసీ మ్యానిఫెస్టో 2019" పై నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు.**

ఈ సమావేశానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు. సతీష్‌చందర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వచ్చిన తరువాత కూడా దళిత ఆదివాసీలకు విసర్జిత వృత్తులే దిక్కయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించిన సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ఆడిట్ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అడగడం, ప్రశ్నించడం ధర్మం మరియు అవసరమని, ఆ పని చేయడంతోనే ఇప్పుడు అమలవుతున్న రక్షణ చట్టాలు, శాసనాలు రూపొందాయని అన్నారు. ప్రాథమిక విద్యాస్థాయిలోనే వివక్షత, అంటరానితనాన్ని రూపుమాపేవిధంగా పాఠ్యాంశాలను రూపొందించాలన్నారు. అదేవిధంగా దళిత గిరిజనులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములపై అసెంబ్లీలో శ్వేత పత్రాన్ని విడుదల చేసి చర్చించాలని ఆయన కోరారు. పరువు హత్యలను నియంత్రించేందుకు ప్రత్యేక రక్షణ చట్టము తీసుకురావాలని ఆయన సూచించారు. కులాధిపత్య శక్తుల చేత అవమానాలకు, అత్యాచారాలకు గురైన దళిత, ఆదివాసీ మహిళలు మీటూ స్ఫూర్తితో నిందితులపై కేసులు నమోదు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు., ప్రభుత్వ కార్పోరేషన్లు, వ్యవసాయ మార్కెట్ యార్డ్స్ మరియు అన్ని రకాల నామినేటెడ్ పోస్టులు సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా ఎస్.సి., ఎస్.టి లకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు.

**ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే ..నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్**

దళిత ఆదివాసీ యువతనుద్దేశించి మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వ విధానాల్లోకి చొచ్చుకువచ్చిన కార్పొరేట్ వ్యవస్థ అసమానతలను దారిద్ర్యాన్ని ప్రోత్సహిస్తుందని, యువత చదువుకున్నప్పటికీ, జీవన నైపుణ్యాలు లేకపోవడం వలన వారు చదువుకున్న చదువులు ఉపయోగపడక కూలీలుగా మారుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు జరిగే అన్యాయం పోవాలంటే సహజ వనరులపై ఆధారపడి జీవిస్తున్న వారికే వాటిపై హక్కులుండాలన్నారు.

మాజీ ఎమ్.ఎల్.సి. జెల్లి విల్సన్ గారు మాట్లాడుతూ ప్రతి దళిత క్రైస్తవ పాస్టర్లకు పురోహితులతో సమానంగా రూ. 10,000లు నెలవారీ గౌరవ వేతనము ఇవ్వాలన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా 50సం॥లు నిండిన వితంతువులకు, దివ్యాంగులకు రూ. 5,000ల పెన్షన్ ఇవ్వాలన్నారు. కోనేరు రంగారావు కమిటి సిఫార్సులను ఎటువంటి మార్పులు చేయకుండా పటిష్టంగా అమలు పరచాలని, దళితుల ఆహార అలవాట్లలో ఎటువంటి సామాజిక, చట్టపరమైన నియంత్రణ ఉండరాదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అనే అంశంపై జరిగిన సమావేశానికి బాలల హక్కుల సామాజిక కార్యకర్త రోషన్ కుమార్, గిరిజన సాధికారతపై జరిగిన చర్చకు ఎలర్ట్ సి.ఇ.ఒ. వై.యల్. జయరాజ్, భూమి, వ్యవసాయం మరియు సహజవనరులపై జరిగిన చర్చకు ఆశ్రయ్ ప్రతినిధి జె. నీలయ్య సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి ఇరవై లక్షల జనాభా గల దళిత ఆదివాసీల ఆకాంక్షలను, కోరికలను దళిత ఆదివాసీల మ్యానిఫెస్టో 2019లో పొందుపరచి రాబోయే ఎన్నికల్లో పోటీచేస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలని అదేవిధంగా రాష్ట్రంలో దళిత ఆదివాసీయుల సాధికారత కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అందించాలనే ఉద్దేశ్యంతో మ్యానిఫెస్టోను రూపొందిస్తున్నట్లు తెలియజేశారు.

దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యారావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ సంఘం ప్రెసిడెంట్ చుక్కా నాగభూషణం, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, బ్యాంక్ ఉద్యోగసంఘ నాయకులు మేడికొండ సునీల్, సంచార జాతుల రాష్ట్ర నాయకులు మల్లి సుబ్బారావు, ఎ.పి. వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాయకులు జువ్వాల బాబ్జి, గాడి బాలు, గ్రీన్ వర్కర్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జి. ఝాన్సీ, వై.సి.వి. మూర్తి, డి.బి.ఆర్.సి. ప్రతినిధులు వెలిచర్ల దుర్గాప్రసాద్, దార్ల కోటేశ్వరరావు, శింగవరపు జ్యోతి, గోశాల ఝాన్సిరాణి, రవితేజ, మల్లెల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు. ●




గుంటూరు మహిమా గార్డెన్స్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో **మ్యానిఫెస్టో-2019** ముసాయిదా విడుదల చేస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు


ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



# సుకన్య సమృద్ధి యోజన

**మీ ఇంట్లో పదేళ్లలోపు ఆడపిల్లలు ఉన్నారా...** అయితే ఈ కథనం మీ గురించే. మన దేశంలో ఆడపిల్లల పెళ్లి అంటేనే అదో ప్రహసనం. అప్పులు చేయాలి... నగలు తాకట్టు పెట్టాలి, లేదా స్థలాలు అమ్మాలి.. ఇక పై చదువులకూ ఇంతకంటే భిన్నమైన పరిస్థితి కన్పించదు. అయితే ఇకపై ఆ అవసరం ఉండదు. ఆడపిల్లల్ని కన్నవారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. 'బేటీ బచావో' లో భాగంగా 'సుకన్య సమృద్ధి యోజన' పథకాన్ని తీసుకొచ్చింది. పోస్టాఫీసుల్లో పదేళ్లలోపు ఉన్న ఆడ పిల్లల పేరున ఖాతా తెరచి, కొంత డబ్బు జమ చేస్తే.. వారి చదువు లేదా పెళ్లి వరకు దానికి నాలుగు రెట్లు డబ్బును పొందవచ్చు... మరొక విషయం... ఈ ఖాతాలో ఉన్న సొమ్ము మొత్తానికి సెక్షన్ 80-సీ కింద ఆదాయపు పన్ను మినహాయింపు కూడా వర్తిస్తుంది.

## ఖాతా ప్రారంభించాలంటే...

సుకన్య సమృద్ధి యోజన పథకంలో పోస్టాఫీసుల్లో ఖాతాలు తెరిచేందుకు పుట్టిన పాపాయి నుంచి పదేళ్ల లోపు బాలికలు మాత్రమే అర్హులు. బాలిక తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు పోస్టాఫీసు, బ్రాంచి పోస్టాఫీసుల్లో కనీసం రూ. 1000లతో అకౌంట్ ఓపెన్ చేయాలి. ఒక బాలిక పేరుతో ఒక ఖాతాను మాత్రమే తెరవాల్సి ఉంటుంది. గరిష్టంగా ఇద్దరు బాలికల పేరుతో ఒక సంరక్షకుడు రెండు ఖాతాలు తెరవడానికి అవకాశం ఉంది. ఖాతా తెరవదలచిన వారు ఆడపిల్ల పుట్టినతేది సర్టిఫికెట్ జిరాక్స్, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు, లేకుంటే ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు పోస్టాఫీసులో ఇవ్వాలి.

## ప్రయోజనాలు..

- ఒక ఏడాదిలో నెలకు రు.1000 చొప్పున 12 నెలలకు రూ. 12 వేలు డిపాజిట్ చేస్తే... ఏడాది బాలికలకు 14 ఏళ్లు వచ్చేసరికి ఖాతాలో రూ. 1.68 లక్షలు, 21 ఏళ్లకు రూ. 6.07 లక్షలు ఉంటాయి.
- ఖాతాదారు 18 ఏళ్లు పూర్తయిన తర్వాత సొమ్ములో 50 శాతం ఒకసారి డ్రా చేసుకోవచ్చు.
- 21 ఏళ్లు వయస్సు, 18 ఏళ్ల తర్వాత వివాహం వీటిలో ఏది ముందు జరిగితే ఆ తేదీకి ఖాతా మెచ్యూరిటీ అవుతుంది.
- ఖాతాను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది.

## ఇవి గమనించండి...

- పథకంలో భాగంగా ఏడాదికి వడ్డీ రేటును ప్రస్తుతం 8.3గా నిర్ణయించారు.
- బాలికలు పదేళ్లు దాటిన తర్వాత వారే స్వయంగా ఖాతాలో లావాదేవీలు చేసుకోవచ్చు.
- ప్రారంభ డిపాజిట్ రూ. 1000లు కాగా తదుపరి రూ. 1000ల నుంచి గరిష్ట పరిమితి 1.50 లక్షల వరకు జమ చేసుకోవచ్చు.
- బాలికలు 14 ఏళ్ల వయస్సు నిండే వరకు రోజు, నెల, సంవత్సరం వారీగా గరిష్ట పరిమితికి మించకుండా జమ చేసుకోవచ్చు.
- 14 ఏళ్ల తర్వాత ఎలాంటి లావాదేవీలకు అవకాశం లేదు.
- ఖాతాదారు వయస్సు 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ అవుతుంది.
- 14 ఏళ్ల వరకు పొదుపు చేసిన మొత్తానికి 21 ఏళ్ల వరకు వడ్డీ ఇస్తారు.
- ఒక ఏడాదిలో రూ. 1000 జమ చేయని పక్షంలో అటువంటి ఖాతాను నిలిపి వేస్తారు. తిరిగి ఖాతాను కొనసాగించాలంటే రూ. 1000 డిపాజిట్‌తో పాటు అపరాధ రుసుం రూ.50 చెల్లించాలి.

# మున్సిపల్ కమీషనర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వేస్ట్ పిక్కర్లు

**గుంటూరు** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ పనిలో వేస్ట్ పిక్కర్స్‌ను భాగస్వాములను చేసినందుకు వేస్ట్ పిక్కర్లు నగర కమిషనర్ శ్రీ శ్రీకేష్ లత్కర్ గారిని కలిసి వారికి తమ కృతజ్ఞతలు తెలియజేసి వారిని పుష్పగుచ్ఛము మరియు శాలువాతో సత్కరించారు.



ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ తమ పనిని శ్రద్ధగా చేస్తూ, కార్పొరేషన్‌ను పరిశుభ్రంగా వుంచడానికి కృషి చేయాలని, వారికి ప్రతినెలా జీతాలు సక్రమంగా అందడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, కాకుమాను విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సుద్దపల్లిడొంకలోని మున్సిపల్ పాఠశాల ఆవరణలో వేస్ట్ పిక్కర్లకు, వారి పిల్లలకు ఉచితవైద్య శిబిరము నిర్వహించడము జరిగింది.**

**సుద్దపల్లిడొంక**




ఈ సందర్భంగా వైద్యులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడము, ఆరోగ్యపరమైన సూచనలు చేయడము జరిగింది. డి.బి.ఆర్.సి. సిటి కో-ఆర్డినేటర్ వడ్డే రవితేజ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్య సూత్రాలను పాటించాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జూలపల్లి మంజుల, కాకుమాను విజయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) ఆధ్వర్యంలో గోరంట్ల పంచాయతీ కార్యాలయ ఆవరణలో శానిటరీ వర్కర్లకు ఉచిత వైద్య శిబిరం 1-1-2019న నిర్వహించారు.**

ముఖ్య అతిథిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బందెల భానుకుమార్ హాజరై మాట్లాడుతూ శానిటరీ వర్కర్లు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి అనారోగ్యం వచ్చినా వెంటనే అప్రమత్తం కావాలని చెప్పారు. ఈఎస్ఐలో తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైతే చికిత్స పొందాలని సూచించారు. డీబీఆర్సి నగర కో-ఆర్డినేటర్ జూలపల్లి మంజుల మాట్లాడుతూ శానిటరీ వర్కర్లు విధినిర్వహణలో భాగంగా మాస్కును, గ్లౌజులను ఖచ్చితంగా

**గోరంట్ల**




వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది శానిటరీ వర్కర్లకు వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విస్తర్ల నాగదేవ జయలక్ష్మి, కాకుమాను విజయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమం



**విజయవాడ** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తాడేపల్లిలోని ఎస్.టి. కాలనీలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా షుమారు 128 కుటుంబాల వారికి నిత్యావసర వస్తువులు అనగా- విద్యార్థులు, గర్భిణీస్త్రీలు, పాలిచ్చు తల్లులకు టూత్ పేస్టు, టూత్‌బ్రష్‌లు, స్నానం సబ్బులు, అద్దం, దువ్వెన, సర్ఫ్, షాంపూ వంటి వస్తువులు, అదేవిధంగా కిశోర బాలికలకు కుట్టు దారాలు, సూదులతో కూడిన కిట్‌లు, శానిటరీ నాప్‌కిన్‌లు మరియు వృద్ధులకు తువ్వాళ్ళు, దుప్పట్లు, దోమతెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కార్యదర్శి అల్లడి దేవకుమార్, యానాది స్కూలు టీచర్లు, వాలంటీర్ దర్శనపు పాల్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ●




## పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**కర్నూలు** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని డీబీఆర్‌సీ ప్రాజెక్టు రాష్ట్ర సమన్వయకర్త జాన్ కెనడి పేర్కొన్నారు. నగరంలో కలెక్టరు కార్యాలయం వద్ద ఉన్న చేనేత భవన్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా సమన్వయకర్త వేల్పుల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన భూసాధన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

వెనుకబడిన దళిత, గిరిజనులకు భూమి కొనుగోలు పథకం, పంటల సాగుకు రుణాలు, నిరుద్యోగులకు కార్పొరేషన్ రుణాలు, యాంత్రీకరణ పథకం ద్వారా ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందజేస్తూ జీవన విధానంలో మార్పులు తీసుకొస్తోందన్నారు. నగరంలో చెంచునగర్‌లో ఎస్టీలకు బియ్యం కార్డుల జారీ, పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి కమిషనర్ హరినాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. డీబీఆర్‌సి ద్వారా దళిత, గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేస్తున్నా మన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఇళ్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శైలజ, సుజానమ్మ, మారెమ్మ, రమేష్, సుధాకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ●

# దళిత, మానవ హక్కులను పరిరక్షించాలి




## గుంటూరు

**దేశంలోని కోట్లాది మంది దళితుల, గిరిజనుల మానవహక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, సభ్యసమాజం కలిసికట్టుగా పనిచేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ కోరారు.** అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జాతీయ నేర పరిశోధన సంస్థ 2016 నివేదిక ప్రకారం ప్రతిరోజు 7 గురు దళిత మహిళలపై, 19 మంది గిరిజన మహిళలపై అత్యాచారాలు జరగడం ఆయా వర్గాల మానవహక్కుల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. వారానికి 15 మంది దళితులు, నెలకు 12 మంది గిరిజనులు హత్యగావించబడడం క్షమించరాని నేరం అని అన్నారు. మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి ఆయా వర్గాలకు రక్షణ కల్పించవలసిందిగా కోరారు. రాష్ట్రంలోని అంటరానితనం, అత్యాచారాలపై జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల మేరకు విడుదల చేసిన జి.వో.లను పటిష్టంగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

## ఏలూరు




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం స్థానిక ఏలూరులో ఎస్.సి.ఆర్.ఎస్. ఆఫీసు నందు నిర్వహించబడింది.** ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మెండెం సంతోష్‌కుమార్‌గారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా 1931 సంవత్సరంలో లిండన్ రౌండ్‌టేబుల్ సమావేశంలో డా॥బి.ఆర్. అంబేద్కర్ గారు మానవహక్కుల గురించి చెప్పిన మానవతావాది అన్నారు. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ కులాల హక్కులను అణచివేస్తే రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన రాజనీతిజ్ఞుడు డా॥ బి.ఆర్. అంబేద్కర్ అన్నారు.

డి.బి.ఆర్.సి. జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌తో కూడిన మానవహక్కులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఎస్.పి. నాయకురాలు గుజ్జుల రోజ, ఎస్.సి.ఆర్.పి.ఎస్. నాయకులు పి. ఏసోబు, ఎ.ఎల్.ఎ.వై.ఎస్. సంస్థ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు పి. సురేంద్ర, ఎన్.జి.ఒ. నాయకులు కె. భూషణం, కె. రవిప్రసాద్ తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## దర్శి

**డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ప్రకాశం జిల్లా దర్శి మండలంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత గిరిజన బడ్జెట్ ప్రకాశం జిల్లా కో-కన్వీనర్ ఎర్రగుంట్ల ఇస్సాకు గారి అధ్యక్షతన జరిగింది.** ముందుగా ఎంపీడీవో ఆఫీసు ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తర్వాత బస్టాండ్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. దళిత హక్కులు కాపాడాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి నాయకులు మరియు విద్యార్థులు 50 మందికి పైగా పాల్గొని విజయవంతం చేశారు.






వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# తిత్లీ బాధితులకు బాసటగా డి.బి.ఆర్.సి.

**అక్టోబర్ 11వ తేదీన సంభవించిన తిత్లీ తుఫాను కారణంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన ప్రజానీకం తీవ్రమైన నష్టానికి గురైనారు. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో కొండల మధ్య నివసిస్తున్న గిరిజనులు అనేకమైన అవస్థల్లో నెట్టబడ్డారు. తుఫాను తీరాన్ని తాకిన రెండోరోజున తిత్లీ బాధిత ప్రాంతాలను సందర్శించిన డి.బి.ఆర్.సి. బృందం ఆయా ప్రాంతాల్లోని గిరిజనుల, దళితుల స్థితిగతులను పరిశీలించి రూపొందించిన నివేదిక వివరాలను ఢిల్లీలోని క్రిష్టియన్ ఎయిడ్ వంటి అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలకు తెలియజేశారు.**

నష్టానికి గురైన ప్రజానీకానికి సత్వరం సాంత్వన చేకూర్చాలనే లక్ష్యంతో స్టార్ట్‌ఫండ్, క్రిష్టియన్ ఎయిడ్ మొదలైన సంస్థల సహకారంతో బాధితులకు సహాయ కార్యక్రమాలను రూపొందించి అమలుజేసాము. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలలోని కురుపాం, శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు మండలానికి చెందిన 22 గ్రామాలలోని 2200 కుటుంబాలకు 18 రకాల వస్తువుల పంపిణీ విజయవంతంగా జరిగింది. జరిగింది. 30 అక్టోబర్ 2018న విజయనగరం జిల్లా కురుపాం మండలంలోని జరడ గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రిష్టియన్ ఎయిడ్ ప్రతినిధి శివానిరాణా, డి.బి.ఆర్.సి. కార్యదర్శి అల్లడిదేవకుమార్, ఎమర్జెన్సీ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, కోశాధికారి ఎల్. శాంతి, స్థానిక సర్పంచ్ తదితరులు పార్వతీపురం ఐ.టి.డి.ఎ. పి.ఒ. లక్ష్మీశ్ కిట్‌లతో కూడిన వాహనాలకు జెండావూపి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. నవంబర్ 8వ తేదీన శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం ఎగువ దొండమనుగడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక పాతపట్న శాసనసభ్యులు కలవట మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కూడా వెళ్ళని మారుమూల ప్రాంతాలకు వెళ్ళి తమ సహాయ సహకారాలను అందించిన డి.బి.ఆర్.సి. బృందాన్ని అభినందించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. ప్రతినిధులు వెలిచర్ల దుర్గాప్రసాద్, జె. నాగలక్ష్మి, సోనీ, వెలుగు సంస్థ కార్యదర్శి సంజీవరావు, జగన్నాథ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. •

# ఆశలు నేలరాల్చిన తిత్లీ - ఊపిరినిచ్చిన డి.బి.ఆర్.సి.



**సహాయం చేయాలంటే పట్టుదల మాత్రమే కాదు ధృఢ సంకల్పం కూడా కావాలని ఈ వాస్తవ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చు. 65 సం॥ల లక్ష్మమ్మ ఒంటరిగా కూలిపోయిన మట్టి ఇంట్లో నివశిస్తోంది. ఊబకాయం, గుండె జబ్బు, వంగిపోయిన నడుము, నడవడానికి సహకరించని కీళ్ళు, కాళ్ళు. జీవితం దుర్భరంగా వుంది. దీనికితోడు తిత్లీ తుఫాను ఆ చిన్న రేకుల ఇంటిని నేల మట్టం చేసింది. మట్టి గోడలు మట్టిలో కలిసిపోయాయి. రేకులు దూలాలు చెల్లాచెదురయ్యాయి.**

ఒక్క రేకును ఆసరా చేసుకొని సహాయం కోసం ఎదురుచూస్తోందని డి.బి.ఆర్.సి. చెవినపడింది. ఆమె నివశించే గ్రామం లివిడి, 30 కి.మీ. గుట్టలు ఎక్కి, దిగి కష్టంతో కూడిన ప్రయాణం చేయాలి. ఆమె ఒక్కరికోసమైనా సరే ఈ ప్రయాణం చేయాలని డి.బి.ఆర్.సి. కార్యరక్తలు నడుం బిగించారు. టార్పాలిన్, నిత్యావసర వస్తువులతో వెళ్ళిన ఆ బృందాన్ని చూచి హృదయ విదారకంగా విలపించింది. ఓదార్చాల్సిన కార్యకర్తలు కంటతడిపెట్టారు. తిత్లీ అంతగా ఆమెను బాధించింది. కూలిపోయిన దూలాలను ఎత్తి, టార్పలిన్ పట్టాలను కప్పి, నిత్యావసర వస్తువులను ఆమెకు అందించారు. చివర్లో డి.బి.ఆర్.సి. వీడ్కోలు చెబుతూ ఇలా చెప్పింది. “నా కన్నీళ్ళు ఆనంద భాష్పాలు. ఇవి నా గుండెలోని భయాన్ని తీసేశాయి. తుఫాను సమయంలో ప్రాణం కాపాడుకోవడానికి వేరే గృహానిక్కూడా వెళ్ళలేకపోయాను.” •



# తిత్లీ తుఫాను

## డి.బి.ఆర్.సి

- తిత్లీ తుఫాను కారణంగా శ్రీక
దెబ్బతిన్న 2,200 కుటుంబా


బాధితులకు
చేయూత
కాకుళం, విజయనగరం జిల్లాల్లో
లను ఆదుకున్న డి.బి.ఆర్.సి.
HUMANITARIAN SUPPORT to
LI CYCLONE AFFECTED COMMUNI
AM MANDAL, VIZIANAGARAM DISTRICT, ANDHR
మండలం: కురుపాం
జిల్లా: విజయనగరం





# కర్నూలు జిల్లా చెంచు కాలనీలో ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్‌వాడీ సెంటర్లు ప్రారంభం

**కర్నూలు** **డి.బి.ఆర్.సి. జిల్లా కో–ఆర్డినేటర్ వేల్పుల జ్యోతి మరియు చెంచు సంఘం అధ్యక్షుడు చెంచు రంగన్న సంవత్సరంపాటు శ్రమించి సాధించుకున్న ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్‌వాడీ సెంటర్లను కర్నూలు మున్సిపల్ కమిషనర్ హరనాథ్ రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.**

ఈ సందర్భంగా జరిగిన సభలో హరినాథరెడ్డి మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ కుటుంబాలకు చెందిన బాల బాలికలు విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉద్బోధించారు. డి.బి.ఆర్.సి. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ అధికారి రాజశేఖర్, డ్వామా అధికారి యేసుదాసు, దళిత నాయకులు మాధవరం బాలసుందరం వై.యస్.ఆర్. సి.పి. నాయకులు మద్దయ్య, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ జిల్లా నాయకులు శేషఫణి, అంగన్వాడీ టీచర్లు మరియు చెంచు కాలనీ ప్రజలు హాజరుకావడం జరిగింది. స్కూలుకు సహాయ సహకారం చేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి డి.బి.ఆర్.సి. జిల్లా కమిటి మరియు చెంచు కాలనీ వారు కృతజ్ఞతలు తెలిపారు. •

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన క్రిస్మస్

**- ఛేంజ్ అలయన్స్ సి.ఇ.ఒ. బొలిమెర ఆనందకుమార్**

**గుంటూరు**

అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన క్రిస్మస్ అని ఛేంజ్ అలయన్స్ సి.ఇ.ఒ. బొలిమెర ఆనందకుమార్ అభివర్ణించారు. డిశెంబర్ 22వ తేదీన అమరావతి రోడ్‌లోని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కార్యాలయ ఆవరణలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బానిసలను బంధ విముక్తులను చేయడమనే లక్ష్యంతో యేసుప్రభువు మానవ రూపంలో భూమి మీదకు వచ్చారని ఆయన వివరించారు. శాంతి, ప్రేమ, కరుణలను బోధించిన ఆయన బోధనలు ప్రపంచ మానవాళి అందరికీ ఆదర్శనీయమని ఆయన కొనియాడారు.

మధ్యమ గుంటూరు సెడ్ అధ్యక్షులు రెవరెండ్ డి. శాంతారావు క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ పేదల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తున్న డి.బి.ఆర్.సి. సేవలను కొనియాడారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ సీనియర్ కన్సల్టెంట్ టి.జె.వి.ఎస్. వర్ధన్ క్రిస్మస్ కేక్‌ను కట్‌చేశారు. డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీమతి డా॥ శారదాదేవి, ఎ.సి. కళాశాల మాజీ ప్రిన్సిపల్ ముత్యం, దళిత బహుజన




ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు, ఫెడరల్ బ్యాంక్ మేనేజర్ సత్యకేశవ్ తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్. జిల్లా కార్యదర్శి కృష్ణ మోహన్, గిరిజన ఆంధ్ర ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేరాజోత్ హనుమంతు నాయక్, చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, వెలిచర్ల దుర్గాప్రసాద్, జె. నాగలక్ష్మి, సింగవరపు జ్యోతి, ఎర్రగుంట్ల ఇస్సాక్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. డి.బి.ఆర్.సి. గుంటూరు జిల్లా కో–ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప స్వాగతోపన్యాసం చేశారు. •



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# దళిత, గిరిజనుల అభివృద్ధి సాధనం విద్య

గుంటూరు

**దళిత, గిరిజన బాల బాలికలు విద్యావంతులు కావడం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి నక్కా ఆనందబాబు అన్నారు.**



2-1-2019న గుంటూరు బొంగరాలబీడులో దళిత బహుజన రిసోర్స్ సెంటర్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన క్షేత్ర ప్రచార విభాగం సంయుక్తంగా గుంటూరు బొంగరాల బీడులో **బేటీ బచావో బేటీ పఢావో, బాలిక సుకన్య యోజన** తదితర పథకాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మనిషి ఎంత ఉన్నత స్థితిలోకి వెళ్ళినా మూలాలను మరువకుండా తాము పెరిగిన గ్రామాలను, వాడలను అభివృద్ధిలోకి తెచ్చేందుకు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెలుగొందడానికి క్రీస్తు బోధనల ం తోడ్పడతాయని ఆయన అభివర్ణించారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహ్మద్‌ముస్తఫా మాట్లాడుతూ నీవలే నీ పొరుగువారిని ప్రేమించాలి అన్న క్రీస్తు ఆజ్ఞలు పాటిస్తే సమాజం అంతా ప్రేమమయం అవుతుందని అన్నారు. మురికివాడలో నివశిస్తున్న ప్రజలకు తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. కేంద్ర సమాచార ప్రసారశాఖ ఫీల్డ్‌అవుట్‌రిచ్ బ్యూరో గుంటూరు మరియు కృష్ణాజిల్లా అధికారి కందా శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాలికలపట్ల ఎటువంటి వివక్షత చూపకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పి విజ్ఞానవంతులు కావడానికి తోడ్పడాలని కోరారు.

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడులక సందర్భంగా నిర్వహించిన ఆట,పాటల పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. డి.బి.ఆర్.సి. కార్యదర్శి అల్లడిదేవకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, స్థానిక సంఘకాపరి రెవ. బోరుగడ్డ ఇశ్రాయేలు, పాపతోటి అంబేద్కర్, వనమా ఆదం, శెట్టిథామస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు, బక్కెట్లను ముఖ్యఅతిథుల చేతులమీదుగా పంపిణీ చేశారు. •

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించకోవాలి

సత్తెనపల్లి



**కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకోవాలని ఫీల్డ్ అవుట్‌రీచ్ ప్రొగ్రామ్ గుంటూరు, కృష్ణా జిల్లాల అధికారి కె.ఎస్.ఆర్.మూర్తి చెప్పారు.** సావిత్రబాయి పూలే 188వ జయంతి సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం నందిగామలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సుకు జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. మూర్తి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకొని అభివృద్ధి చెందాలని, సుకన్య సంవృద్ధి యోజన పథకం గురించి వివరించారు. సదస్సు ప్రారంభానికి ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు షేక్‌మస్తాన్‌ని సత్కరించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి వై. ప్రశాంతకుమార్, ఏసీడీఎస్ ఉపాధ్యాయురాలు సుజాత, గ్రామ మాజీ సర్పంచ్ చెంబేటి నాగమల్లేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు బొక్కా జ్యోతి, మక్కెన సుజాత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, చెంబేటి బొల్లయ్య, వాణి, గౌశియా, విజయలక్ష్మి, అమల, తదితరులు పాల్గొన్నారు. •

# దళిత హక్కులూ మానవ హక్కులే

## అత్యాచారాల భారతంలో దళిత, గిరిజనులు

### దళితులపై

- ప్రతి 13 నిమిషాలకు ఒక నేరం, ఘోరం
- ప్రతి రోజూ 7 మంది దళిత మహిళలపై అత్యాచారాలు
- ప్రతి 7 రోజులకు 15 మంది దళితుల హత్యలు

### గిరిజనులపై

- ప్రతి గంట కు ఒక నేరం, ఘోరం
- ప్రతి 7 రోజులకు 19 మంది గిరిజన మహిళలపై అత్యాచారాలు
- ప్రతి నెల 12 మంది గిరిజనుల హత్యలు

ఇది జాతీయ నేర పరిశోధన సంస్థ 2016 నివేదికలోని భయంకరమైన వాస్తవాలు. కనీసం పోలీస్ స్టేషన్ గడపదొక్కని నేరాలు, ఘోరాలు ఇంకా ఎన్ని ఉంటాయో? ఒక్కసారి ఆలోచించండి.

**అందుకే...**

- ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి ఎస్సీ మంది ఎస్టీలకు రక్షణ కల్పించాలి.
- న్యాయ వ్యవస్థలో దళితులకు, గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలి.
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు జుడీషియల్ అధికారాలు ఇవ్వాలి.
- జస్టిస్ పున్నయ్య కమిటి సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వో.ల అమలుపై అధ్యయనం చేసి ఆయా జి.వోలను పటిష్టముగా అమలుపరచాలి.
- ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటుచేసి వాటిని పటిష్టపరచాలి.
- కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించి హత్యలను నివారించేందుకు కులాంతర వివాహ రక్షణ చట్టాన్ని రూపొందించాలి.

# రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో గుంటూరులో డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమములో రాజ్యాంగ హక్కులను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు నక్కా ఆనందబాబు మరియు వివిధ దళిత గిరిజన సంఘాల ప్రతినిధులు.

## వేస్ట్ పిక్కర్లకు నిత్యావసరాల పంపిణి

విజయవాడ


**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో విజయవాడలో చెత్త ఏరుకుని జీవనం కొనసాగిస్తున్న 75 కుటుంబాలకు 27-12-2018 తేదీన నిత్యావసర వస్తువులతో కూడిన కిట్‌లను పంపిణీ చేశారు. కనకదుర్గ వారధి క్రింద, కృష్ణా నదిలో తాత్కాలిక నివాసాలను ఏర్పరుచుకొని జీవిస్తున్న వేస్ట్ పిక్కర్లు పెథాయ్ తుఫాను కారణంగా నిరాశ్రయులయ్యారు.**

వారిని ఆదుకునే ఉద్దేశ్యంతో డి.బి.ఆర్.సి. నెలకు సరిపడే వంట సరుకులు కందిపప్పు, బియ్యం, వంటనూనె ప్యాకెట్లు మరియు దుప్పట్లు, దోమతెరలు, శానిటరీ నాప్కిన్లు, అద్దము, బ్రష్‌లు, పేస్టులు వంటి వస్తువులతో కూడిన కిట్‌లను మరియు వారి తాత్కాలిక నివాసం కొరకు అవసరమైన టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ చెత్త ఏరుకుని జీవనం సాగిస్తున్న వారు ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



ఇంకా ఈ కార్యక్రమంలో గ్రీన్ వర్కర్స్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, వడ్డే రవితేజ, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




# ఆయుష్మాన్ భారత్...

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్య బీమా పథకం ఇది. ఒక్కో కుటుంబానికి ఏటా రూ. 5 లక్షల ఆరోగ్య బీమా అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యం. దేశంలో 10 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ది పొందుతాయని అంచనా. ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జార్ఖండ్‌లో లాంఛనంగా ప్రారంభించారు. పేదలకు ఆస్పత్రి ఖర్చులు పెనుభారమవుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అసలు ఆ పథకం ఏమిటి? దానివల్ల ఎవరెవరికి లాభం? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఈ పథకానికి అర్హులెవరో ఎలా తెలుసుకోవాలి? పూర్తి వివరాలు తెలుసుకోండి.

### ఈ పథకం ఎవరెవరికి?

- సామాజిక, ఆర్థిక, కుల జనగణన (ఎస్ఈసీసీ) లెక్కల ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేశారు. వారి వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నాయి.
- గ్రామీణ ప్రాంతాల్లో డీ1, డీ2, డీ4, డీ5, డీ7 కేటగిరీలను ఎంపిక చేశారు.
- పట్టణ ప్రాంతాల్లోని రాష్ట్రీయ స్వస్థ్య బీమా యోజన లబ్దిదారుల్ని ఈ పథకంలో విలీనం చేస్తారు.
- కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సు విషయంలో ఎలాంటి నిబంధనలు లేవు.

### అర్హుల్లో కాదో ఎలా తెలుసుకోవాలి?

- ఈ పథకం కోసం మీ వ్యక్తిగత వివరాలు వెల్లడించాల్సి ఉంటుంది.
- ఆధార్ కార్డు, ఎలక్షన్ ఐడీ కార్డు, రేషన్ కార్డుల్లో ఏదో ఒక ప్రూఫ్ ఉంటే చాలు.
- ఈ పథకానికి ఆధార్ కార్డు తప్పనిసరేమీ కాదు.
- ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించింది. అందులో మీపేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు.
- mera.pmjay.gov.in వెబ్‌సైట్‌లో లబ్దిదారుల జాబితా తెలుసుకోవచ్చు.
- వెబ్‌సైట్‌లోకి వెళ్ళగానే 'యామ్ ఐ ఎలిజిబుల్' పోర్టల్ కనిపిస్తుంది.
- అందులో మొబైల్ నెంబర్, కాప్చా ఎంటర్ చేసి ఓటీపీ జనరేట్ చేయాలి.
- మొబైల్ నెంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయాలి.
- తర్వాత రాష్ట్రాన్ని ఎంపిక చేసి, రేషన్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్, పేరుతో సెర్చ్ చేయొచ్చు.
- ఒకవేళ మీరు లబ్దిదారులై ఉంటే అక్కడే వివరాలు తెలుస్తాయి.
- 2018 ఏప్రిల్ 30న వివరాలు సేకరించినప్పుడు మీరు ఫోన్ నెంబర్ ఇచ్చినట్లైతే ఆ నెంబర్‌తోనూ సెర్చ్ చేయొచ్చు.
- అప్పటికీ వివరాలు రాకపోతే ఎస్ఈసీసీ పేరు ద్వారా సెర్చ్ చేయొచ్చు.
- అయినా మీ పేరు వెబ్‌సైట్‌లో కనిపించకపోతే 'ఆయుష్మాన్ మిత్ర'ను కలిసి తెలుసుకోవచ్చు.
- హెల్ప్‌లైన్ నెంబర్ (14555)కు కాల్ చేసినా వివరాలు తెలుస్తాయి.
- మొబైల్ నెంబర్‌ను వెరిఫై చేసి కేవైసీ వివరాలు ఆన్‌లైన్‌లో పూర్తిచేయాలి.

### ఎలాంటి సేవలు లభిస్తాయి?

- ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌లో ఉన్నవాళ్లు ఆస్పత్రిలో చేరితో డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు.
- ప్రభుత్వ ఆస్పత్రి లేదా ఒప్పందం కుదుర్చుకున్న ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యసేవలు పొందచ్చు,
- ఈ పథకం కింద బైపాస్ సర్జరీ, స్టెంట్, మోకాళ్ల మార్పిడి లాంటి 1,354 ప్యాకేజీల వైద్య సేవలు అందుతాయి.
- ఒప్పందం కుదుర్చుకున్న ప్రతీ ఆస్పత్రిలో పేషెంట్లకు సేవలు అందించేందుకు 'ఆయుష్మాన్‌మిత్ర' ఉంటారు.
- 'ఆయుష్మాన్ మిత్ర' ను కలిసి ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించిన సేవల గురించి తెలుసుకోవచ్చు.
- 'ఆయుష్మాన్ మిత్ర' మీ దగ్గరున్న పత్రాలు చూసి మీకు ఏఏ వైద్య సేవలు అందుతాయో వివరిస్తారు.



**గూనపల్లి బ్రహ్మయ్య వయస్సు 60 సం॥లు. ఇతను షెడ్యూల్డ్ తెగల కొండదొర కులమునకు చెందినవాడు. ఇతను పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదపాడు మండలములోని పెదపాడు గ్రామానికి చెందినవాడు.**

బ్రహ్మయ్య కౌలు రైతుగా జీవనం సాగిస్తున్నాడు. పంట నష్టం కారణంగా చాలాసార్లు ఇతను అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. అనేకసార్లు ప్రయత్నం చేసినప్పటికీ పంట నష్టపరిహారం పొందలేకపోయాడు. ఈ దశలో ఇతను ఆత్మహత్యే మార్గము అనుకుంటున్న తరుణంలో డి.బి.ఆర్.సి. కార్యకర్త గోసాల ఝాన్సి రాణిని కలుసుకొనుట జరిగినది. బ్రహ్మయ్య తన బాధనంతా ఆమెతో పంచుకొని రుణబాధ విముక్తికి ఆత్మహత్యే శరణ్యం అని చెప్పాడు.

అప్పుడు ఝాన్సీ బ్రహ్మయ్య చెప్పినది అంతా ఓపికతో విని, అతనిలో మనోధైర్యం నింపి, ప్రభుత్వం ఎస్.టి. కులముల వారికి మరియు కౌలు రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న అనేక సంక్షేమ పథకములను గురించి వివరించి అతనితో పంట రుణము కొరకు అర్జి పెట్టించారు. మరియు సబ్సిడి విత్తనములు ఇప్పించారు. అంతేకాకుండా అతనికి ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా బడ్డికొట్టు పెట్టుకొనుటకు 1 లక్ష సబ్సిడి రుణమును మంజూరు చేయించారు. అలా అతనికి కొంతవరకు ధైర్యం వచ్చింది.

బ్రహ్మయ్య అతి దుర్భరమైన పరిస్థితులలో నివసిస్తున్నాడు. సరైన సౌకర్యాలు లేకపోవడం వలన బాధలు అనుభవిస్తున్నాడు. డి.బి.ఆర్.సి. కార్యకర్త సహకారంతో అతను గృహనిర్మాణ పథకం ద్వారా రుణం పొంది, ఇంటి నిర్మాణం మొదలుపెట్టారు. ప్రస్తుతం పునాది వరకు అయింది. తదుపరి బిల్లు కోసం ఎదురుచూస్తున్నారు.

ఈ యదార్ధగాథ ఆత్మహత్యకు పురికొల్పబడిన రైతన్న జీవితంలో క్రొత్త జీవితాన్ని ఎలా అందిస్తుందో తెలుపుతుంది.

ఒక్క బ్రహ్మయ్యే కాదు డి.బి.ఆర్.సి. నిరంతర కృషితో అనేకమంది జీవితాలలో చిరుఆశలు చిగురింప చేస్తుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ●

**సముద్రంలో చేపల వేట నుండి వచ్చిన తండ్రి తెచ్చిన చేపలతో ఆటలాడాలని ఉవ్విళ్ళూరిన 8 సం॥ల పాపాయి ఒక్కసారి ఉలిక్కిపడి అమ్మా అని కేకవేసింది. ఇలా జరగడం క్రొత్త కాదు, కాని, ఆ పాప ఎందుకో అలవాటు పడలేదు. ఇసుకలో చేపలు ఎండబెడ్తున్న తల్లి, అక్క పరుగున వచ్చారు. లక్ష్మమ్మ భర్త అక్కన్న శరీరం నిండా కర్ర దెబ్బలే.**

అద్దంకి, తుళ్ళూరు, ఒంగోలు సముద్ర తీరంలో 200 కు పైగా యానాది, మాల కుటుంబాలు తరతరాలుగా చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నాయి. చేపలు పట్టడం వీరి ఏకైక జీవనాధారం. కానీ గుండ్లకమ్మ రిజర్వాయర్ మరియు సముద్రంలో చేపలు పట్టడానికి లైసెన్స్ గానీ ఏ ఇతర పరికరాలు లేక అనాగరికంగా, దొంగతనంగా చేపలు పడుతూ రోజుకొక 100, 200 సంపాదనతో తాత్కాలిక గుడారాలలో నివశిస్తునారు. కానీ కావలసినవి ప్రభుత్వం వద్ద తెచ్చుకొనే సామర్ధ్యత వీరికి లేదు. వీరకి బాహ్య సమాజంతో ఏవిధమైన సంబంధం లేదు. ఆధార్, రేషన్, ఓటు కార్డులు లేవు. దీనితో ఆధిపత్య కులంవారు వీరికి శారీరకంగా హింసిస్తూ వీరందరినీ సముద్రతీరం నుండి వెళ్ళిపొమ్మని భయపెడ్తూ బలవంతం చేయసాగారు. ఈ పరిస్థితి తెలుసుకున్న డి.బి.ఆర్.సి. జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల డ్యానీ ఈ పరిస్థితిని చూచి, వారందరినీ సమావేశపరచి చైతన్యవంతులను చేశారు. వీరందరినీ తీసుకుని వెళ్ళి జిల్లా కలెక్టరు, స్థానిక ఎమ్.ఎల్.ఎ. మరియు మత్స్యశాఖ అధికారులను కలిసి మాట్లాడి వినతిపత్రం ఇచ్చారు. 4 నెలలపాటు పల ుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగి అధికారులను ఒప్పించి, దళిత, గిరిజన మత్స్యకారులు 42 మందికి ఆధార్, రేషన్ కార్డులు, 30 మందికి చేపలుపట్టడానికి లైసెన్సులు, 12 మందికి 15 వేల ఖరీదైన వలలు, సైకిళ్ళు ఇప్పించారు. ఇంకా 62 మంది లైసెన్సులు కోసం దరఖాస్తుచేసి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తున్న వీరి పిల్లలచేత ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేయించారు.



పాపాయికి ఇప్పుడు ఏ బెరుకూ లేదు. అక్కతో కలిసి పాఠశాలకు రోజూ వెళ్తుంది. లక్ష్మీ డి.బి.ఆర్.సి. సహకారంతో కట్టించుకున్న అరుగుపై చేపలు ఎండబెట్టి నాణ్యమైన చేపలు అమ్ముతుంది. అప్పన్నకు దొంగ తనంగా చేపలు వేటాడి దెబ్బలుతినే పరిస్థితి పోయింది. ఇప్పుడు స్వేచ్ఛగా చేపలు పట్టుకొని జీవిస్తున్నాడు. ప్రయత్నలోపం లేకుండా సమస్యలను సవాళ్ళుగా తీసుకుని పనిచేస్తే ఫలితాలొస్తాయని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. ●

# దళిత, గిరిజన అభివృద్ధి ఎజెండాకు ఎన్నికల మ్యానిఫెస్టోలో స్థానం కల్పించాలి.




గుంటూరు

గుంటూరులో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత, గిరిజన మ్యానిఫెస్టో-2019పై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. బడ్జెట్ విశ్లేషకులు సుధాకర్, 'మేడ్' రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, రాష్ట్ర దళిత నాయకులు జల్ది యిస్మాయిల్‌బాబు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేడిద బాబూరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్, డా॥ చుక్కా నాగభూషణం, గిరిజన సంఘ నాయకులు మేరాజోత్ హనుమంత్‌నాయక్, ఎ.ఐ.డి.ఆర్.ఎఫ్. స్టేట్ ప్రెసిడెంట్ మణిసింగ్, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రతినిధి ఫ్రాన్సిస్ తంబి, ఎలర్ట్ సి.ఇ.ఒ. వై.ఎల్.జయరాజ్, ఎస్.ఎఫ్.ఐ. నాయకులు భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు 9 జిల్లాల నుండి 170 మంది ప్రతినిధులు హాజరయ్యారు.




కర్నూలు

రాజకీయ పార్టీలు దళిత గిరిజనుల ఎజండాకు తమ మ్యానిఫెస్టోల్లో ప్రాతినిధ్యం కల్పించాలని న్యాయవాది ఎల్. జయరాజ్ అన్నారు.

జనవరి **22, 2019** కర్నూలులో వేల్పుల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో అంబేద్కర్ యూత్ నాయకులు వి. త్యాగరాజ్, గిరిజన సంఘం నాయకులు కైలేష్ నాయక్, బి.సి. సంక్షేమ సంఘం నాయకులు శేషు ఫణి, జయన్న, శకుంతల తదితరులు పాల్గొన్నారు.




ఒంగోలు

జనవరి **25, 2019** ఒంగోలులో దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి సదస్సులో మాట్లాడుతున్న అల్లడి దేవకుమార్, వేదికపై కిషోర్ కుమార్, డేవిడ్‌రాజ్, కె.హెచ్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు, దారా ఆంజయ్య, దుగ్గిరాల విజయ్‌కుమార్, తిరువీధుల బాబు, బెంజిమన్, దారా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దళితులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని, వారెదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను రాజకీయ పార్టీలు తమ తమ మ్యానిఫెస్టోల్లో చూపాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు సూచించారు.

జనవరి **23**న ఏలూరులో సింగవరపు జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో డి.బి.ఆర్.సి. కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఎ.ఐ.డి.ఆర్.ఎఫ్. అధ్యక్షులు మణిసింగ్, మేదర అజయ్‌బాబు, విజయ్‌కుమార్, గోసాల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు

DBRC
Dalit Bahujan Resource Centre

**DALIT BAHUJAN RESOURCE CENTRE**
D.No. 4-16-25/6, Bandlamudi Complex, 4th line, Bharatpet, Amaravathi Road,
GUNTUR-522 002. Ph : 0863 - 2254271 e-mail : apdbrc@gmail.com